దుబ్బాకలో గులాబీ జెండా ఎగరవేస్తాం

మిరుదొడ్డి : ధర్మారం గ్రామంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు

మిరుదొడ్డి, అక్టోబర్ 27 : ఉద్యమాల పురిటి గడ్డ దుబ్బాకలో గులాబీ జెండాను ఎగర వేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ధర్మారం గ్రామంలోని బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన 40 మంది కార్యకర్తలు ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో బీజేపీ, కాంగ్రెస్‌లకు చెందిన నాయకులు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని అన్నివర్గాలకు పలు సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్ అందిస్తున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గంలోని ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్, తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బొంపల్లి మనోహర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, ఎంపీటీసీలు చెప్యాల శ్రీనివాస్, సుతారి నర్సింహులు, ఏఎంసీ మాజీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు సూకురి లింగం, యువత విభాగం మండల అధ్యక్షుడు ధర్మారం కుమార్, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరు..

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), అక్టోబర్ 27 : ఎన్నో ఏండ్ల నాటి నుంచి పరిపాలన సాగించి ప్రజలను వంచించిన కాంగ్రెస్‌ను, మాయమాటలు చెప్పే బీజేపీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని రుద్రారం గ్రామానికి చెంది న3వ వార్డు సభ్యురాలు సాకలి నర్సవ్వ, బీజేపీ నుంచి వెంకటస్వామి, కుమార స్వామితో పాటు పలువురు ఎంపీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మాటలను నమ్మొద్దని సూచించారు. కారుగుర్తుకు ఓటు వేసి తమను ఆశీర్వదించాలని కోరారు. మూడోసారి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పంజాల శ్రీనివాస్‌గౌడ్, పోతారం మురళి, బోయ శ్రీనివాస్, రాంరెడ్డి, పన్యాల వెంకట్‌రెడ్డి, నర్సింహులు నాయకులు పాల్గొన్నారు.

అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని రుద్రారం బీజేపీ 3వ వార్డు సభ్యురాలు సాకలి నర్సవ్వకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

కేసీఆర్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానపత్రాన్ని ఎఫ్‌డీసీ చైర్మన్‌కు అందజేస్తున్న టీవీ కేబుల్ ఆపరేటర్లు

కేసీఆర్‌కే మా మద్దతు

- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి తీర్మానపత్రం అందజేసిన టీవీ కేబుల్ ఆపరేటర్లు

గజ్వేల్, అక్టోబర్ 27 : గజ్వేల్ నుంచి మూడోసారి పోటీ చేస్తున్న కేసీఆర్‌కు అన్నివర్గాల ప్రజలు మద్దతు తెలుపుతున్నారు. శుక్రవారం గజ్వేల్ మున్సిపల్, మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన టీవీ కేబుల్ ఆపరేటర్లు కేసీఆర్‌కు మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి అందజేశారు. కేసీఆర్‌తోనే గజ్వేల్‌లో అభివృద్ధి జరిగిందని, అలాంటిది గజ్వేల్‌లో మరెవ్వరికి స్థానం లేదంటూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీసీ చైర్మన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి అయితే గజ్వేల్ మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్ శ్రీధర్, ఆపరేటర్లు ఆంజనేయులు, నర్సింహచారి పాల్గొన్నారు.

ఈటలతో ఉన్నవారంతా చెల్లని నాణాలే

గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడుతున్న ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి

- వారికి రాజకీయ భిక్ష పెట్టింది సీఎం కేసీఆరే
- పదవుల పిచ్చితో ఈటలను బలి చేస్తున్నారు...
- ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి

గజ్వేల్ అర్బన్, అక్టోబర్ 27: ఈటల రాజేందర్‌తో ఉన్నవారంతా చెల్లని నాణాలేనని, గజ్వేల్‌లో ఈటల సమక్షంలో బీజేపీలో చేరిన వారందరికీ రాజకీయ భిక్ష పెట్టింది సీఎం కేసీఆరేనని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు నర్సింహులుతోపాటు ఆయా మండలాల అధ్యక్షులతో కలిసి విలేకరులతో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్‌తోనే ఈటల రాజేందర్‌తోపాటు బీజేపీలో చేరిన వారికి గుర్తింపు లభించిందన్నారు. కేవలం పదవుల కోసం మాత్రమే పార్టీలు మారారన్నారు. ఈటల ఎప్పుడూ కూడా ముదిరాజ్‌లను పట్టించుకోలేదని, కేవలం తన స్వార్థమే చూసుకున్నారన్నారు. సీఎం కేసీఆర్‌తోనే గజ్వేల్‌లో అద్భుతమైన అభివృద్ధి జరిగిందన్నదన్నారు. అభివృద్ధే తెలియని గజ్వేల్‌ను దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చి చూసే విధంగా సీఎం కేసీఆర్ అద్భుతంగా అభివృద్ధి చేశారన్నారు. బీజేపీలో చేరిన నాయకులతో ఈటలకు డిపాజిట్ కూడా దక్కదని తెలుసుకోవాలన్నారు. మూడోసారి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి మూడోసారి సీఎంగా గజ్వేల్ ప్రాంత ప్రజలు చేస్తారన్నారు. ముదిరాజ్ జేఏసీ అనేది బూటకమని, ముదిరాజ్ సంఘాలన్నీ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆదేశాల మేరకే నడుచుకుంటాయన్నారు. గజ్వేల్ ముదిరాజ్‌లంతా అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ వైపే ఉంటారని సంఘం మండలాధ్యక్షుడు నర్సింహులు తెలిపారు. కులం పేరు చెప్పి మోసం చేయడానికి కొందరు గజ్వేల్‌ను అడ్డాగా మార్చుకోవాలనుకుంటున్నారన్నారు. ముదిరాజ్‌లు మోసపోరని, అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ వైపే ఉంటారన్నారు. సమావేశంలో ముదిరాజ్ సం ఘం కొండపాక మండలాధ్యక్షుడు జీర రాజు, నాయకులు, రమేశ్, మనోహర్, శివ రాములు, చందు, చంద్రం, ఎల్లం పాల్గొన్నారు.

పాఠశాలలకు సామగ్రి అందజేత

పాఠశాలలకు ఫ్యాన్లను అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

కోహెడ, అక్టోబర్ 27 : మండలంలోని తంగళ్లపల్లి, శనిగరం పాఠశాలలకు శుక్రవారం బజాజ్ ఎలక్ట్రికల్స్ హైదరాబాద్ వారు వివిధ రకాల వస్తువులను అందజేశారు. కంపెనీ ప్రతినిధి రాజేంద్ర పాండే ఒక్కో పాఠశాలకు రూ.30 వేల విలువ చేసే బజాజ్ సీలింగ్ ఫ్యాన్లు, రెండు ఎక్జాస్ట్ ఫ్యాన్లు అందజేశారు. కార్యక్రమంలో పాముజగదాంబ స్మారక ట్రస్టు అధ్యక్షుడు పాము శ్రీకాంత్ నాయకులు పుప్పాల నాగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, ఎస్ఎమ్‌సీ చైర్మన్ చుక్క సురేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNEY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

WANTED

★ CIVIL Site Engineer with Experience 5 years. Job Location: Chanda Nagar. Contact: +91 9912990546.
NT-Narsa Reddy

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+చ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

★ ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చల అశోక్ ముదిరాజ్ తదితరులు

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

కొమురవెల్లి, అక్టోబర్ 27 : కొమురవెల్లి మండలంలో బీజేపీకు పెద్ద షాక్ తగిలింది. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గురువన్నపేటకు వచ్చిన బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజేపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చల అశోక్ ముదిరాజ్‌తో పాటు 20 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు కొంతకాలంగా పార్టీకి దూరం ఉంటున్న రసూలాబాద్‌కు చెందిన పచ్చిమండ్ల వెంకటేశ్‌గౌడ్ ఇంటికి పల్లా వెళ్లి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ చురుగ్గా పనిచేయాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బచ్చల పరశురాములు, పచ్చిమండ్ల కనకయ్య, మైనార్టీ మండలాధ్యక్షుడు ఎండీ అర్షద్, బచ్చల శ్రీశైలం, వర్గంటి గణేశ్, బచ్చల సుధాకర్, బచ్చల చందు, బుడిగె రమేశ్, మద్యబోయిన సాయి, ఉప్పరి సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657